

ఆంధ్రజ్యోతి





ఒక్కో దుప్పట్లలోనే ఇద్దరి చొప్పున విద్యార్థులు పడుకున్న దృశ్యాలు



ఎల్లారెడ్డిలోని బీసీ హాస్టల్‌లో ఒకే దుప్పటిని ఇద్దరు విద్యార్థులు కప్పుకున్న దృశ్యం

- వణికిపోతున్న హాస్టల్ విద్యార్థులు
- జిల్లాలో పెరిగిన చలి తీవ్రత
- సంక్షేమ వసతిగృహాల్లో చలితో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు
- కొన్ని హాస్టల్‌లకు ఇప్పటికీ అందని దుప్పట్లు, స్వెటర్లు
- కటిక నేలపైనే వణుకుతూ పడుకుంటున్న విద్యార్థులు
- కిటికీలు, తలుపులు ధ్వంసం కావడంతో చల్లటి ఈదురుగాలులతో పట్టని నిద్ర
- పగిలిపోయిన కిటికీ అద్దాలు.. విరిగిన గదుల తలుపులు
- 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో వెలుగు చూసిన పలు సమస్యలు

హాస్టళ్లలో గజగజ

నెట్‌వర్క్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వసతిగృహా ల్లో ఉంటున్న విద్యార్థులకు ఇంటిని మరిపించేలా సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆచర ణలో మాత్రం కనిపించడం లేదు. అసలే చలి కాలం కావడం.. ఎన్నడూ లేనంత చలితీవ్రత ఉండడంతో హాస్టళ్లలోని విద్యార్థులు చలికి వణికి పోతున్నారు. కామారెడ్డి జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు అన్నీఇన్నీ కావు. 'ఆంధ్రజ్యోతి' సోమవారం రాత్రి పలు సంక్షేమ హాస్టల్‌లలో విజిట్ నిర్వహించగా చలికి విద్యార్థులు ఇబ్బందులు పడుతు నెలకొన్న సమస్యలు వెలుగులోకి వచ్చాయి. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 68 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్‌లు గురుకులాలు 36 ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 16 వేల మంది విద్యార్థి విద్యార్థులు వసతి పొందుతూ విద్యానభ్యసిస్తున్నారు.

వణికిపోతున్న విద్యార్థులు

గత 5 రోజులుగా చలి పంజా విసురుతోంది. చలితీవ్రతకు అన్నివర్గాల ప్రజలతోపాటు ప్రధానంగా ప్ర భుత్వ హాస్టల్‌లలో ఉండే విద్యార్థులు గజగజ వణికిపోతున్నారు. ఉదయాన్నే ఇంటి నుంచి

(మిగతా వివరాలు 8లో..)



గాంధారిలోని ఎస్సీ హాస్టల్‌లో కిటికీల తలుపులు పగిలిపోవడంతో ఈదురుగాలులు రాకుండా బట్టలు అడ్డుపెట్టిన దృశ్యం



జిల్లా కేంద్రంలో స్వెటర్లు పంపిణీ చేయకపోవడంతో చలితో ఇబ్బందులు పడుతూ చదువును కొనసాగిస్తున్న విద్యార్థులు



నిరక్షరాస్యుల కోసమే

ఉల్లాస్

- చదువు రాని మహిళలను అక్షరాస్యులగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కార్యక్రమం
- నిరక్షరాస్యులను గుర్తించే పనిలో డీఆర్‌డీఏ
- జిల్లాలో 42వేల మంది మహిళలు నిరక్షరాస్యులుగా గుర్తింపు
- 17వేల మహిళ సంఘాలు.. 1.78 లక్షల మంది సభ్యులు
- నేడు జాతీయ విద్యా దినోత్సవం

మహిళలపై ప్రత్యేక ఫోకస్

జిల్లాలోని 25 మండలాల్లో గల 535 గ్రామ పంచాయతీల పరిధిలో 17వేల మహిళా సంఘాల ఉన్నాయి. అందులో 1,78వేల మంది సభ్యులు ఉన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల్లోని నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి 100 శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. మహిళల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరజ్ఞానం కల్పించడంతో పాటు డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేర్పించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో వయోజన విద్యా, సమగ్ర శిక్ష, ఓపెన్ స్కూల్, సెచ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారు. వయోజన విద్యలో ప్రతిభ కనబర్చిన వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్నారు.

నిరక్షరాస్యులను గుర్తించి శిక్షణ ఇస్తున్నాం..

● సురేందర్, డీఆర్‌డీఏ అధికారి, కామారెడ్డి

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం. ఇప్పటికే జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి శిక్షణ ఇస్తున్నాం. ప్రాజెక్టు 2022-27 వరకు సంవత్సరాల పాటు ఉంటుంది. చదువురాని వారికి చదవడం, రాయడం వంటి బోధనలు ఉంటాయి. విద్యతో పాటు డిజిటల్ లావాదేవిలు, జీవ నైపుణ్యాన్ని మెరుగు పర్చే విధంగా అవగాహన కల్పిస్తాం.

కామారెడ్డి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్ కలామ్ అజాద్ పుట్టినరోజు నవంబరు 11ను జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008లో అప్పటి మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రకటించింది. ప్రస్తుతం ఈ శాఖనే విద్యాశాఖ అని పిలుస్తున్నాం. అప్పటి నుంచి ఏటా 11న విద్యాదినోత్సవాన్ని ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి. వివిధ రంగాల్లో ఆయన చేసిన కృషి, సేవలు, విద్యా అభివృద్ధి, నిరక్షరాస్యులకు విద్యను అందించడం, దేశాన్ని 100 శాతం అక్షరాస్యతగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సేవలు అందించారు. దేశంలో నిరక్షరాస్యులను నిర్మూలించేందు కోసం సంపూర్ణ అక్షరాస్యతకు ప్రభుత్వాలు ఉల్లాస్ అనే పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి విద్యాబోధనలు చెప్పి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

42వేల మందిని అక్షరాస్యులుగా..

జిల్లాలో 2022-27 విద్యా సంవత్సరంలో 48,246 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని జిల్లాగ్రామీణ అభివృద్ధి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం సరిపడా వాలంటీర్లను నియమించారు. ప్రతీ రోజు సాయంత్రం 5నుంచి 7గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్లు, గంథ్రాలయాలు, అందరికీ వీలుండే ప్రదేశాల్లో విద్యా బోధనలకు సిద్ధం చేస్తున్నారు. అక్షర వికాసం కోసం మార్గదర్శిని, వర్క్ షీడ్, ఎన్‌సీఈఆర్టీ, దీక్ష పోటల్‌ను వినియోగించనున్నారు. మాతృభాషలోనే విద్యా బోధనలు చేయనున్నారు. డీటీహెచ్ టీవీ -14 చాన్లలో బోదనలకు సంబంధించిన ప్రచారానాలను నిర్వహిస్తున్నారు.

ఉల్లాస్ పథకం ద్వారా..

మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఉల్లాస్ అనే పథకాన్ని అమలులోకి తెచ్చింది. వయోజన విద్య అమలుకు ఉల్లాస్ యాప్‌ను రూపొందించారు. కార్యాకాలపాలన్నీ యాప్ ద్వారా కొనసాగనున్నాయి. 15 ఏళ్ల పైబడిన ప్రాథమిక విద్యకు నోచుకోని వారు, మధ్యలోనే బడి మానేసి అక్షరాలు మర్చిపోయిన వారిని గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలో గుర్తిస్తారు. నవభారత సాక్షరాత్ కోసం కేంద్రం తీసుకువచ్చిన ఉల్లాస్ అనే యాప్‌లో పొందుపరుస్తారు. వీరి విద్యాబోధనకు స్వయంసహాయక సంఘాల నాయకురాలను వాలంటీర్లుగా ఎంపికచేశారు. ఒక్కో వాలంటరీకి 10మంది బ్యాచ్ చొప్పున ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది.



కామారెడ్డి బీఈడీ కళాశాలలో రచయిత వేదికలో పాల్గొన్న అందెశ్రీ (ఫైల్)

ఉద్యమ స్ఫూర్తి అందెశ్రీ

- జయజయహే తెలంగాణ జననీ.. అంటూ యువతలో చైతన్యం
- తెలంగాణ ఉద్యమం ధూంధాంలో పాల్గొన్న అందెశ్రీ
- సమ్మేళనాల్లో ఆకట్టుకున్న ఆయన రచనలు
- జిల్లాలో రచయితలు, ప్రజాప్రతినిధులతో ఎనలేని అనుబంధం
- జిల్లావాసులను కలచివేసిన అందెశ్రీ అకాల మరణం



హైదరాబాద్‌లోని అందెశ్రీ నివాసంలో భౌతికదేహానికి నివాళులు అర్పిస్తున్న సుమిత్రా

కామారెడ్డి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, ప్రముఖ కవి అందేశ్రీ అకాల మరణం జిల్లాలోని పలువురు కవులను, రచయితలను, ఉద్యమకారులను, ప్రజాప్రతినిధులను తీవ్రంగా కలిచివేసింది. అందెశ్రీ జయజయహే తెలంగాణ గానం.. తెలంగాణ ఉద్యమ సమయంలో యువతను, ఉద్యమకారులను రాష్ట్రసాధనవైపు నడిపింది. జిల్లాలోనూ పలు రచయితల సమ్మేళనాలు, దూంధాం కార్యక్రమాలు, కవుల సమ్మేళనాలు, రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని తన మాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆయన ఇక లేరనే విషయంతో జిల్లాలోని పలువురు రచయితలు, కవులు, ఉద్యమకారులు తీవ్ర దిగ్బ్రాంతికి గురయ్యారు. అందెశ్రీ జిల్లాతో ఎనలేని అనుబంధం ఉంది. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్‌లో ఏజేసీ ఆధ్వర్యంలో దూంధాం కార్యక్రమాన్ని నిర్వహించారు.

నివాళులర్పించిన ప్రముఖులు

జిల్లాలోని పలువురు ప్రముఖులు అందెశ్రీకి నివాళులు అర్పించారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాళులు అర్పించారు. అందెశ్రీ మృతిఎంతో బాధాకరమని ప్రముఖ విద్యావేత సుభాష్‌రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. తెలంగాణ అస్తిత్వ గొంతుకను ఎంతో బలంగా వినిపించిన అందెశ్రీ మృతి తెలంగాణ సంస్కృతిక రంగానికి పూడ్చలేని లోటని రచయితలు శంకర్, గఫూర్ శిక్షక్ పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

కామారెడ్డి రూరల్: హైదరాబాద్‌లోని లాలాగూడలో గల అందెశ్రీ నివాసంలో ఆయన భౌతికగాయానికి టీఎస్‌పీఎస్ మాజీ సభ్యురాలు, రచయిత సుమిత్రనందన్ నివాళులు అర్పించారు.

బాన్సువాడరూరల్: తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, లోకకవి, ప్రజా వాగ్గేయ కారుడు డాక్టర్ అందెశ్రీ మరణం రాష్ట్ర సాహిత్య రంగానికి తీరని లోటని భీమన్న సాహితి పాఠం అధ్యక్షుడు సుప్పని సత్యానారాయణ అన్నారు. ఇందూరు, బాన్సువాడలతో ఆయనకు వీయదీయలేని అనుబంధం ఉందని ఆయన పేర్కొన్నారు.



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న డీఎం శశిధర్‌రెడ్డి

మార్క్‌ఫెడ్ డీఎంగా శశిధర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా మార్క్‌ఫెడ్ డీఎంగా శశిధర్‌రెడ్డి నియమితులయ్యారు. వ్యవసాయ శాఖలో ఏడీఏగా పని చేస్తూ డిప్యూటేషన్‌పై కామారెడ్డి జిల్లా మార్క్‌ఫేడ్ డీఎంగా నియమితులై సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇదివరకు మార్క్‌ఫేడ్ డీఎంగా ఉన్న మహేష్‌ను నిర్మల్‌కు బదిలీ కావడం తెలిసిందే.

నిజాంసాగర్‌కు 2,450 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం ప్రాజెక్టు వీఆర్ నెంబరు 5లోని ఒక గేట్లను ఎత్తి దిగువ మంజీరాకు 2,450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గత 79 రోజులుగా నిజాంసాగర్ ఎగువ ప్రాంతం నుంచి వరద కొనసాగుతోంది. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405 అడుగుల సామర్థ్యం కలిగి ఉంది.



ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

వైభవంగా లక్ష దీపార్చన

- కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



దీపాలను వెలిగిస్తున్న భక్తులు

రామారెడ్డి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాలభైరవస్వామి ఆలయంలో సోమవారం రాత్రి లక్షదీపార్చనను వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో బుర్ర ప్రభుగుప్తా ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు, సింధూర పూజలు హోమం నిర్వహించారు. రామారెడ్డి ఎస్సై రాజశేఖర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. భక్తులు వందలాదిగా వచ్చి మొక్కులు చెల్లించుకు న్నారు. భక్తులు ఓంం భైరవ.. ఓం కాలభైరవ.. అక్షరాల రూపాల్లో దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో రామారెడ్డి, సన్నపల్లి గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆలయ మాజీ చైర్మన్లు, మాజీ ధర్మకర్తలు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయంలో లక్ష దీపార్చన కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పురోహితులు



కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న మెప్మా పీడీ

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలి

- మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి

కామారెడ్డి రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ దిగుబడులను వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. దళారులను నమ్మి మోసపోవవద్దని కోరారు. కామారెడ్డి మండలం అడ్లూర్, ఇల్చిపూర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సెంటర్ల ఇన్‌చార్జీలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో పవన్‌కుమార్, ఏఈవో దేవేంద్ర, ఆర్పీలు సెంటర్ ఇన్‌చార్జీ మీనాక్షి, చంద్రకళ, రాజ్యం, గ్రామసంఘం అధ్యక్షురాలు సునిత, తదితరులున్నారు.

ఆగిన పనులు.. తీరని సమస్యలు

7

- భిక్కనూరు- రామేశ్వర్‌పల్లి రోడ్డు పనుల్లో జాప్యం



జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండా

కొనుగోళ్లు చేపడుతున్నాం

- వీసీలో కలెక్టర్ అశీష్‌సాంగ్వాన్



వీసీలో మాట్లాడుతున్న మంత్రులు, కలెక్టర్

కామారెడ్డిటౌన్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నామని కలెక్టర్ అశీష్ సాంగ్వాన్ వెల్లడించారు. జిల్లాల్లో ధాన్యం, పత్తి, సోయా, మొక్కజొన్న కొనుగోళ్లపై మంత్రులు సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఇందులో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావులు జిల్లాలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లపై, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలపై, ఇబ్బందులపై జిల్లా యంత్రంగాన్ని మంత్రులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అశీష్‌సాంగ్వాన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కేంద్రాలను ఏర్పాటుచేసి రైతుల నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. సమస్యలు ఉన్న రైతులు 08468220051 జిల్లా స్థాయి టోల్‌ఫ్రీ నెంబరుకు, 18004250033 టోల్‌ఫ్రీ నెంబర్లను సంప్రదించాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో 187, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 233, ఐకేపీ ఆధ్వర్యంలో 7 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిపై కలెక్టర్ మంత్రులకు వివరించారు. వీసీలో అదనపు కలెక్టర్ విక్టర్, మదన్‌మోహన్, డిప్యూటీ ట్రైయినీ కలెక్టర్ రవితేజ, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, తదతరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

లక్కోర మాజీ సర్పంచ్‌పై కత్తితో దాడి

వేల్పూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): లక్కోర మాజీ సర్పంచ్ వంశీ కృష్ణపై ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కత్తితో తీవ్రంగా గాయపర్చినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. మాజీ సర్పంచ్ వంశీ కృష్ణ తన మామ ఇంటికి వెళ్తున్న సందర్భంలో రామాలయం సమీపంలో ఆయనపై నాగం రాజేష్, నాగం నర్సయ్యలు కత్తితో దాడి చేయడంతో కడుపుపై భాగంలో, చేతులకు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రున్ని ఆర్మూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. వంశీకృష్ణ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెండు కార్లు ఢీ.. ఇద్దరికి గాయాలు

వేల్పూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్కోర గ్రామ సమీపంలో 63వ జాతీయ రహదారిపై సోమవారం ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. కరీంనగర్‌కు చెందిన మోదిగంటి రాజారెడ్డి తన భార్య కలిసి ఆర్మూర్ నుంచి కారులో కరీంనగర్ వెళ్తున్న క్రమంలో లక్కోర గ్రామ సమీపంలో మోర్తాడ్ వైపు నుంచి ఆర్మూర్‌కు వస్తున్న కారు ఢీ కొన్నాయి. మోర్తాడ్ నుండి ఆర్మూర్ వైపుకు వస్తున్న కారు డ్రైవర్ గడ్డం యాదగిరి అనే వ్యక్తి అతీ వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటు కరీంనగర్ వెళ్తున్న కారుకు ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో రాజారెడ్డికి, ఆయన భార్యకు తీవ్ర గాయాలు కాగా ఆమెను ఆర్మూర్ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించినట్లు ఎస్సై తెలిపారు

పేకాట రాయుళ్ల అరెస్టు

ఆర్మూర్ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి మామిడిపల్లి లోని ఒక ఆర్డర్ మెస్‌లో పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.14460, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని ఆర్డర్ మెస్ యజమానితో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

కాపర్ వైర్ చోరీ

పెద్దకొడప్‌గల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ శివారుతో పాటు మండలంలోని శివ్వాపూర్ గ్రామ శివారులో దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి వైర్‌ను ఎత్తుకెల్లినట్లు రైతులు తెలిపారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పెద్ద కొడప్‌గల్ శివారుతో పాటు, శివ్వాపూర్ శివారులో గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను కింద పడవేసి రాగి వైర్‌ను ఎత్తు కెళ్లారు.

డ్రంకన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

కామారెడ్డిటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 24 మందిని పోలీసులు సోమవారం స్థానిక కోర్టులో హాజరుపర్చారు. అందులో ఇద్దరు వ్యక్తులు బాలకృష్ణ, తిరుపతిరెడ్డిలకు ఒక్కరోజు చొప్పున జైలు శిక్ష, రూ.1000ల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జ్ తీర్పునిచ్చారు. 22 మందికి రూ.1000 చొప్పున జరిమాన విధించినట్లు సీఐ నరహరి తెలిపారు.

కేసు నమోదు

తాడ్వాయి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివారం నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. బాల్‌రెడ్డి, ప్రవీణ్‌పై కేసు నమోదు చేయగా ఒక రోజు జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానాను రెండవ తరగతి జ్యూడిషియల్ సి.చంద్రశేఖర్ జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడుపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ఇద్దరి రిమాండ్

ఆర్మూర్ టౌన్ , నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుకున్న కేసులో ఇద్దరిని రిమాండ్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. ఇటీవల అంగడి బజార్ వద్ద ప్రజా పంపిణీ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న రంజిత్ కుమార్ వేల్పూర్‌కు చెందిన రేషన్ డీలర్ మేకల పాపన్నలను అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

కమ్మర్‌పల్లి వద్ద ఇసుక ట్రాక్టర్ బోల్తా



కమ్మర్‌పల్లి బైపాస్ రోడ్డు వద్ద బోల్తాపడిన ఇసుక ట్రాక్టర్

కమ్మర్‌పల్లి, నవంబరు 10: (ఆంధ్రజ్యోతి):భీమ్‌గల్ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ కమ్మర్‌పల్లి బైపాస్ రోడ్డు వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. ఆ సమయంలో అక్కడే వడ్లు ఆరబోస్తున్న ఇద్దరు మహిళలతో పాటు ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు సాయిలు తృటిలో పత్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. అక్రమంగా ఆసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను హసాకొత్తూర్ గ్రామానికి చెందిన వీఆర్‌ఏ వెంబడించి ట్రాక్టర్‌ను పోలీసులకు అప్పగించే ప్రయత్నంలో తప్పించుకునేందుకు యత్నించిన డ్రైవర్ కమ్మర్‌పల్లి బైపాస్‌రోడ్డు వద్దగల టెలిఫోన్ టీడీ కంపెనీ వద్ద అతివేగంగా ట్రాక్టర్‌ను మలపడంతో ట్రాలీ, ఇంజన్ బోల్తాపడింది ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాకపోగా అక్కడే వడ్లు ఆరబోస్తున్న ఇద్దరు మహిళలకు తృటిలో ప్రమాదం తప్పింది. సంఘటన స్థలాన్ని కమ్మర్‌పల్లి ఎస్సై అనీల్‌రెడ్డి, ఆర్ఐ శరత్ పరిశీలించారు. క్రేన్ సాయంతో ట్రాక్టర్‌ను ట్రాలీని స్టేషన్‌కు తరలించారు.

గోదావరిలో మునిగి జాలరి మృతి



అక్షయ్(ఫైల్)

నవీపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన ఆలూరు అక్షయ్(18)అనే జాలరి ప్రమాదవశాత్తు సోమవారం గోదావరిలో మునిగి మృతి చెందాడని ఎస్ఐ తిరుపతి తెలిపారు. రోజు మాదిరిగానే చేపలు పట్టడానికి గోదావరికి వెళ్లిన అక్షయ్ మధ్యాహ్నం సమయానికి కూడా అతడు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు గోదావరి వద్దకు వెళ్లి చూడగా అతని దుస్తులు, చెప్పులు కనిపించాయి. సాయంత్రం అక్షయ్ మృతదేహం నీటిలో తేలిందని ఎస్సై తెలిపారు. కాళ్లకు చేపల వల చుట్టుకోవడంతో ప్రమాదవశాత్తు అతడు మృతిచెంది ఉంటాడని భావిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తల్లి సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ రహదారిపై ట్యాంకర్ బోల్తా..

మెండోర, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుస్సాపూర్ 44వ జాతీయ రహదారిపై ఆదివారం ఇథనాల్ ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడిన విషయం తెలిసిందే. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఇథనాల్ ఆయిల్ ట్యాంకర్ బుస్సాపూర్ వద్ద ట్యాంకర్ ముందు ఉన్న కారు యూటర్న్ తీసుకునే సమయంలో కారును తప్పించ బోయి ఆయిల్ ట్యాంకర్ బోల్తాపడింది. దీతో స్థానిక ప్రజలు, పోలీస్‌లు భయాందోళనకు గురయ్యారు. ఆయిల్ ట్యాంకర్ నుంచి గ్యాస్ లీక్ అయితే పెద్ద ప్రమాదం జరిగేది. ట్యాంకర్ లో 40 వేల లీటర్ల ఇథనాల్ ఆయిల్ ఉంది. బోల్తా పడ్డ ట్యాంకర్ క్రేన్‌ల సహాయంతో రోడ్డు నుండి తీసివేయాలని చూసిన కానీ ఆదివారం సాధ్యం కాలేదు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుండి బారీ క్రేన్ వచ్చి ట్యాంకర్ ను తీసే సమయంలో పోలీసులు అప్రమత్తమై ఎక్కడి వాహనాలు అక్కడే కిలో మీటర్ దూరంలో ఆపివేశారు. క్రేన్ లేపుతున్న సమయంలో ఫైర్ సిబ్బంది వాటర్ కొట్టుతూ క్రేన్‌తో ట్యాంకర్ ను పక్కకు లేపారు. ట్యాంకర్ లేపుతున్న సమయంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సైలు సహాసిని, రజనీకాంత్, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ను నియంత్రించి చర్యలు తీసుకోవడంతో ప్రజలు, పోలీస్‌లు ఊపిరి పీల్చుకున్నారు.

ఊరికి ఉపకారి

- విద్యాదాత దయానందుడు
- సొంతూరిపై మమకారం
- సుమారు 100 పాఠశాలలకు డెస్క్ బెంచీల వితరణ



ఆర్మూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు, పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో మౌలిక వసతుల కల్పనకు సొంతంగా కృషి చేస్తున్నారు విద్యాదాత ఏనుగు దయానంద్ రెడ్డి. జిల్లాలోని సుమారు 100 పాఠశాలలకు డెస్క్ బెంచీలు, వివిధ పాఠశాలలకు సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్లు, క్రీడా దుస్తువులు, క్రీడా పరికరాలు అందజేస్తున్నారు. పాఠశాలల్లో సమస్యలుండి విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని తెలిసిన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. దాత దయానంద్‌రెడ్డి ఇప్పటి వరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని వంద ప్రభుత్వ పాఠశాలలకు 3758 డెస్క్ బెంచీలు, క్రీడా సామగ్రి, క్రీడా దుస్తులను వితరణ చేశారు. వివిధ పాఠశాలలకు 54 సైన్స్ ల్యాబులు, 74 కంప్యూటర్లు సమకూర్చా రు. ఇటీవల బాల్కొండ మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో సుమారు 40 పాఠశాలల విద్యార్థులకు రూ.20 లక్షల విలువ చేసే క్రీడా పరికరాలు, క్రీడా దుస్తులను అందజేశారు.



దాత అందజేసిన డెస్క్ బెంచీలు

సొంతూరిపై మమకారం..

దాత దయానంద్‌రెడ్డికి తన సొంతూరు చిట్టాపూర్ అంటే ఎనలేని మమకారం. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యకు ఆర్థికంగా చేయూత నందిస్తున్నారు. చిట్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని ప్రతీ విద్యార్థి పాఠశాలకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్లడానికి ఆటోలను సమకూర్చారు. ఆటోలకు నెలకు రూ.18వేల చొప్పున చెల్లిస్తున్నారు.

రూ. 2 కోట్ల 50 లక్షల మిషిన్ విరాళం

తాను వ్యాపారం ప్రారంభించిన సమయంలో మోల్డింగ్‌కు హైదరాబాద్‌లో ఒకే మిషిన్ ఉండేది. గంటల తర బడి నిల బడి పనిచేసే వారు. ఇప్పటి ఇంజనీరింగ్ విద్యార్థు లకు అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని వారి లోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టి వర్క్స్‌కు 2 కోట్ల 50 లక్షలు విలువ చేసే మిషన్‌ను అందజేశారు. ఆయన సేవాతత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు దయానంద్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివారు. కష్టపడి పైకి వచ్చి న ఆయన ఎంటెక్ పూర్తి చేసి మోల్డింగ్ వ్యాపారాన్ని ప్రారంభించి ఉన్నత స్థానానికి ఎదిగారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే తత్వంతో తాను చదువుకున్న పాఠశాలకు, విద్యార్థులకు సౌకర్యాలను కల్పిస్తున్నారు. సేవే మానవత ధర్మం అనే నినాదాన్ని నిజం చేస్తూ జీవితంలో ఆచారిస్తు వేలాది మంది విద్యార్థులకు ప్రేరణ ఇస్తు బాసటగా నిలుస్తున్నారు. విద్యాదాత, క్రీడా దాత దయానంద్ రెడ్డి.



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్

బోధన్ ఐటీఐలో అప్రెంటిస్ మేళా

బోధన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఐటీఐ మైనారిటీ కళాశాల నందు సోమవారం అప్రెంటీస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శాంతరాం మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన మేళాలో ఎల్‌ఎల్‌టీ బెంగళూరు, వరుణ్ మోటార్స్ నిజామాబాద్, రెండు ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ ట్రేడ్‌లలోని 36మంది ట్రైనీలను సెలక్ట్ చేయడం జరిగిందన్నారు. మెకానికల్ డిగోల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్, వెహికిల్, కోపాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. జాబ్‌మేళాలలో ఐటీఐ కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందంచ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంపై అవగాహన

భీమ్‌గల్ , నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఫిషరీస్ విద్యార్థులకు చేప పిల్లల పెంపకంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి ఆదేశానుసారం ఆన్ జాబ్ ట్రైనింగ్ లో భాగంగా సోమవారం పట్టణ కేంద్రంలో గల చేపల చెరువు వద్ద ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేపల పెరుగుదల, వాటికి అందించాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు.

వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడిగా దినేష్ పాటిల్



వీరశైవ లింగాయత్ రాష్ట్ర కమిటీ ఎన్నిక దృశ్యం

బోధన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా బోధన్ పట్టణానికి చెందిన దినేష్ పాటిల్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ బలిజ సంఘం కేంద్ర కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎ న్నుకున్నారు. అధ్యక్షుడిగా బోధన్ పట్టణానికి చెందిన జీ.దినేష్ పాటిల్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బోధన్‌కు దినేష్ పాటిల్ హైకోర్టు న్యాయవాది, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు కాడవం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల బోధన్, మండల వీరశైవ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధి యువత ప్రోత్సాహం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

నల్లూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముప్కాల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లూర్ గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సివిల్ సప్లై కార్పోరేషన్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు ఏపీఎం హిమబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో పం చాయతీ సెక్రెటరీ విఘ్నేష్, సీసీ విక్రమ్‌రెడ్డి, బరకం గంగాధర్, పూర్మిశెట్టి రమణ పాల్గొన్నారు.

షీ టీమ్‌పై విద్యార్థులకు అవగాహన

రెంజల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థికి చట్టాలపైన అవగాహన అవసరమని షీటీమ్ బోధన్ డివిజన్ ఇన్‌చార్జి ఆశన్న అన్నారు. సోమవారం మండలంలోని దూపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు షీటీమ్ బృందం ఆధ్వర్యంలో చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, పీఆర్‌టీయూ అధ్యక్షులు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు వెంకట లక్ష్మి, కృష్ణ, ప్రభాకర్, రాజేశ్వర్, రాములు పాల్గొన్నారు.

వేల్పూర్: ఎవరైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వేధించిన ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు ఫిర్యాదు చేయాలని సబ్ డివిజన్ షీటీం పోలీస్‌లు విఘ్నేష్, సుమతి తెలిపారు. వేల్పూర్ మండలం పడిగెల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సైబర్ క్రైం, మహిళలపై ఈవ్ టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాంచందర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

బోధన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మినార్‌పల్లి గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రత్యేక సలహదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు భూమిపూజ నిర్వహించామన్నారు.

ఘనంగా శివాలయ వార్షికోత్సవ వేడుకలు

నవీపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివపంచాయతన శివాలయంలో సోమవారం ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, గణపతిపూజ, పుణ్యవచనం, వాస్తుపూజ, క్షేత్రపాల నవగ్రహ మంటప పూజ, హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాల తనిఖీ

కోటగిరి,నవంబరు10(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను సోమవారం ఎంపీడీవో విష్ణు తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుకై లబ్ధిదారుల జాబితాతో పాటు వారి స్థితిగతులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో క్యాకప్ప తదితరులున్నారు.

ఉపాధి కల్పనలో వంద శాతం లక్ష్యం పూర్తి

ఏర్గట్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి కల్పించే ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటులో వంద శాతం లక్ష్యాన్ని జిల్లాలోనే మొదటి స్థానం పూర్తి చేసుకున్నందుకు మండల సమాఖ్యలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక సంవత్సరపు బ్యాంకు లింకేజి రుణాల పంపిణీ రూ. 19.75 కోట్ల లక్ష్యానికి గాను రూ. 19.84 కోట్లు ఇదివరకే పంపిణీ చేసి వంద శాతం పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం కిరణ్ కుమార్, సిసి రవి కుమార్, సుప్రియ, వివోఏలు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ఎడపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం మినీ వ్యానులో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్సు అధికారులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎడపల్లి ఎస్సై రమ తెలిపారు. ఎడపల్లి మండలం గుండా దాదాపు 15 కింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో విజిలెన్సు అధికారులు దాడిచేసి బియ్యం తరలిస్తున్న వ్యానుతో సహా పీడీఎస్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బియ్యాన్ని తూకం వేసి సివిల్ సప్లై అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

మెండోర: బుస్సాపూర్ గ్రామ శివారులో పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై సుహాసిని తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పక్కా సమాచారంలో అక్రమంగా తరలిస్తున్న బాల్కొండకు చెందిన వినీష్, నిర్మల్‌కు చెందిన సూపిన్‌లు తరలిస్తున్న 46 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకుని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శోభాయమానంగా కార్తీక దీపాలు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో సోమవారం కార్తీక దీపోత్సవం శోభాయమానంగా సాగింది. జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో సాయంత్రం ఆకాశ దీపాన్ని వెలిగించగానే ఆలయ ప్రాంగణంలో వివిధ రూపాల్లో పేర్చిన దీపాలను భక్తులు వెలిగించారు. పలు ప్రాంతాల్లో గంగా హారతి సమర్పించుకోగా మరికొన్ని ప్రాంతాల్లో కోనేరుకు కార్తీక హారతిని ఇచ్చారు. శివుని రోజు కావడంతో ఆలయాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాలు సాగాయి. పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదానంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. సాయంత్రం ప్రదోశకాల అభిషేకం నిర్వహించి శాస్త్రోక్తంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు. శివపార్వతుల విగ్రహాలను కోనేరు వరకు ఊరేగింపు నిర్వహించి అర్చకులు కోనేరు హారతిని ఇచ్చారు.

ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్థులు

- అనుమతి పేరిట అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం



పోతంగల్‌లో ఇసుక టిప్పర్‌లను అడ్డుకున్న దృశ్యం

కోటగిరి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పేరుతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని పోతంగల్ గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోతంగల్ మండల కేంద్రంలో సోమవారం ఇసుక టిప్పర్లను గ్రామస్థులు అడ్డుకున్నారు. మంజీర నదిలో కొడిచర్ల గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇసుక మేటలు వేశాయి. సాగుభూమిలో ఇసుక మేటలు వేయడంతో తొలగించేందుకు జిల్లా అధికారులు అనుమతులు ఇచ్చారు. ఈ మేరకు ఇసుక తవ్వకాలు చేపట్టారు. రెవెన్యూ అధికారులు వేబిల్లులు జారీ చేశారు. పరిమితికి మించి ఇసుకను తరలించడంతో రహదారులు దెబ్బతింటున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని రోడ్లపై వడ్లు ఆరబెట్టుకుంటే ఇసుక లారీలను అనుమతించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకే వే బిల్లుపై అదనపు ట్రిప్పులు తరలిస్తున్నారని రైతులు, గ్రామస్థులు ఆరోపించారు. ఇసుక రవాణాను నిలిపివేయాలంటూ గ్రామస్థులు పట్టుబట్టారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ గంగాధర్, ఎస్ఐ సునీల్ సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయాలంటూ పట్టుబడ్డారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది.

బోధన్‌లో రైతుల వన భోజనాలు

బోధన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): బోధన్‌లోని బెల్లాల్ శివారు రైతులు సోమవారం పసుపు వాగు శివారులో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. బెల్లాల్ కట్టపై వెలిసిన పాపా నాగమ్మ ఆలయానికి రైతులు బోనాలతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ఒడిబియ్యం నింపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు బాగా పండాలని, రైతులను అమ్మవారు చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పసుపు వాగు శివారులో వన భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు గుంజరి పోశెట్టి, ఏశాల సురేందర్, బోదు భూమారెడ్డి, ఉప్పరి శంకర్, రవి తదితరులున్నారు.

శతాధిక వృద్ధుడు గుర్రం తాత కన్నుమూత



ధర్మానాయక్

కమ్మర్‌పల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనసముందర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం గుడిలింగాపూర్ గ్రామ వ్యవస్థాపకుడు శతాధిక వృద్ధుడు గుర్రం తాత మలావత్ ధర్మానాయక్ (110) సోమవారం మధ్యాహ్నం కన్నుమూశారు. ధర్మానాయక్‌కు ముగ్గురు కుమారులు నరేందర్ నాయక్, రాంజినాయక్, శంకర్ ప్రసాద్ నాయక్, ముగ్గురు కూతుళ్లు మేని, రేణి, అంబి ఉన్నారు. నాటి నుంచి నేటివరకు ధర్మానాయక్ (గుడిలింగాపూర్ గుర్రంతాత)ను గుర్తెరగని ఈ ప్రాంత పాలకు నాయకులు లేరనే చెప్పవచ్చు గ్రామంలో ఏ అభివృద్ధి పనులు కావాలన్నా పట్టువదలని విక్రమార్కుడిలా ఆయన అంత్యక్రియలు మంగళవారం ఉదయం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

కవి అందెశ్రీకి నివాళి



ఆర్మూర్‌లో అందెశ్రీ కి నివాళులు అర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఆర్మూర్ టౌన్ , నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బార్ అసోసియేషన్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ కి సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా బార్ అసోసియేషన్ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ పాల్గొన్నారు.

బోధన్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం అమరవీరుల స్థూపం వద్ద బోధన్ జేఏసీ ఆధ్వర్యంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ జేఏసీ కన్వీనర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో 1519 రోజులు నిరాహార దీక్షలు చేసినప్పుడు బోధన్ దీక్షలకు వచ్చి పోరాటానికి స్ఫూర్తిని ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి బి.మల్లేష్, జేఏసీ నాయకులు న్యాయవాది శ్యామ్‌రావు, సాయిబాబా గౌడ్, సుధాకర్ చారి,న్యాయవాది హన్మంత్ రావు, విద్యాసాగర్, సీతారాం, షేక్ ఖాజా, అమ్జద్ ఖాన్, షేక్ నజీర్, ఈర్షద్, తాళ్ల రాములు తదితరులున్నారు.

నవీపేట: రాష్ట్ర కవి, ఉద్యమకారుడు, సాహితీవేత్త అందెశ్రీ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని జన వికాస్ సేవ సంస్థ జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి అన్నారు. నవీపేటలో మాట్లాడుతూ అందెశ్రీ మృతి తమను తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు.

నందిపేట: మండల కేంద్రంలో అందెశ్రీ సంతాప సభను జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు నల్లబ్యాడ్జిలు ధరించి అందె శ్రీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె. గంగాధర్, అబ్దుల్‌బారి, సిలెండర్ లింగం, బొడ్డు రాజశేఖర్, రమేష్, వీరేశం, దేవేందర్ ఉన్నారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి స్థానిక ఉన్నత పాఠశాలలో జయజయహో తెలంగాణ జననిజయకేతం గేయంతో తెలంగాణ ఉద్యంలో ఉద్యమకారులను ఉర్రూతలుగించిన కవి తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ మృతికి శ్రీ సుధా సాహితి కళాసమితి సభ్యులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన అకాల మరణం తీరని లోటని ఉద్యమ జోహార్లు అర్పిస్తూ అందెశ్రీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుధా సాహితి కళాసమితి అధ్యక్షుడు కవి, రచయిత ఉల్లెంగాల గంగాధర్, కార్యదర్శి మర్యాల నాగభూషణం, కోశాధికారి, కవి వేములవాడ జనార్ధన చారి, సభ్యులు గాయకుడు సాగర్, సైదు నర్సయ్య, చవుటి నర్సయ్య, ఆర్టీసీ బుచ్చయ్య, రావి పాల్గొన్నారు.

అందెశ్రీతో ఆత్మీయ అనుబంధం

ఆర్మూర్ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, ప్రముఖ కవి అందెశ్రీతో ఆత్మీయత అనుబంధం ఉందని లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు పృథ్వీరాజ్ అన్నారు. అందెశ్రీ అకాల మరణం పొందడం తను లేడనే నిజాన్ని నమ్మలేకపోతున్నామని కొన్నేళ్లుగా తమ కుటుంబానికి ఆత్మీయత అను బంధం ఉందని ఆర్మూర్ ప్రాంతానికి వచ్చినెప్పుడెల్ల తన ఇంటి లోనే ఉండేవాడని గత ఏడాది ఆగస్టు నెలలో తన లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరయ్యాడని ఆయన తెలిపారు. ఆయన ఆత్మకు ఆ భగవంతుడు శాంతి కలిగించాలని వేడుకున్నారు.



బోధన్‌లో అందెశ్రీకి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



నందిపేట్‌లో అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న జేఏసీ సభ్యులు



అందెశ్రీకి నివాళులర్పిస్తున్న సుధా సాహితి కళాసమితి సభ్యులు

బాన్సువాడకు చేరుకున్న పాదయాత్ర



శాంతి పాదయాత్ర చేపడుతున్న దృశ్యం

బాన్సువాడటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బిచ్కుంద నుంచి కామారెడ్డి వరకు తలపెట్టిన శాంతి పాదయాత్ర సోమవారం బాన్సువాడకు చేరుకుంది. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి కోసం కామారెడ్డి జిల్లా కేంద్రం వరకు పాదయాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. అందరూ సంఘటితంగా ఉంటే సమస్యలు లేని రాజ్యం నెలకొల్పవచ్చన్నారు. పాదయాత్రలో ఏ.ఎం.సింగ్, ఆమోస్, సత్యం, ఏసుదాస్, అమృత్‌రాజ్, డేవిడ్ తదితరులున్నారు.

నూతన ఎంపీడీవోకు సన్మానం



ఎంపీడీవోను సన్మానిస్తున్న మండల ఎంఆర్పీఎస్ నాయకులు

పెద్ద కొడప్‌గల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ మండల ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ అభినవ్ చందర్‌తో పాటు ఎంపీవో లక్ష్మీకాంత్ రెడ్డిని సోమవారం మండల ఎంఆర్పీఎస్ నాయకులు సన్మానించారు. గతంలో మండల ఇంచార్జి ఎంపీడీవోగా లక్ష్మీకాంత్ రెడ్డి పనిచేయగా, ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో నిజామాబాద్‌కు చెందిన అభినవ్ చందర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు సర్వగల్ల రవీందర్ మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవచేయాలని ఆకాంక్షించారు. మండల ఎంఆర్పీఎస్ నాయకులు జయ బలరాం, మారతి, మొగులయ్య, సాయిలు, అంబ య్య పాల్గొన్నారు.

కబ్జాకు గురైన భూమిని కాపాడాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఆర్మూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడి అర్హులైన పేదలకు అందజేసి ఇందిరమ్మ పథకంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీ ఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఎస్.దాసు అన్నారు. ఆర్మూర్ మునిసిపల్ పరిధి పెర్కిట్‌లోని సర్వే నంబర్ 202-3 లోని ప్రభుత్వ భూమిని కబ్జాచేసి ఇల్లు నిర్మిస్తున్నారని ఆ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ఆర్మూర్ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఐఎం ఎల్ న్యూడెమో క్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తి నిర్మాణాలకు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి సూర్య శివాజీ, బాలయ్య, దేవన్న, అబ్దుల్, మర్క్స్, వెంకటేష్, ప్రిన్స్, బాబురావు, నరేందర్, హుస్సేన్, రాహుల్, సూరిబాబు, వర్దారెడ్డి, పోశెట్టి, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడవాలి

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి



విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం

కోటగిరి, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కోటగిరి మండలం లింగాపూర్ పరిధిలో గల అడ్కేస్ లింగమయ్య ఆలయంలో సోమవారం విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం కనులపండువగా సాగింది. ఎమ్మెల్యే పోచారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.3.50 కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణానికి ముందుకువచ్చిన ముమ్మలనేని రాజశేఖర్‌ను అభినందించారు. 3 రోజుల పాటు ఆలయంలో వివిధ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ.. పంచ లింగాల్లో ఒక్కటైన అడ్కేస్ లింగమయ్య ఆలయ పునఃనిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే పోచారంను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హన్మంతు, నాయకులు శ్రీధర్, కృష్ణారెడ్డి, విఠల్, నాగేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆగిన పనులు.. తీరని సమస్యలు

▸ భిక్కనూరు- రామేశ్వర్‌పల్లి రోడ్డు పనుల్లో జాప్యం ▸ ప్రయాణంలో వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు ▸ త్వరగా పూర్తిచేయాలని వేడుకోలు

భిక్కనూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రం నుంచి రాజంపేట మండలకేంద్రం వరకు రామేశ్వర్‌పల్లి, తిప్పాపూర్, మోటాట్‌పల్లి, తలమడ్ల గ్రామాల మీదుగా చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో ఇబ్బందులు లేనిచోట పనులు పూర్తిచేయగా కొన్నిచోట్ల చెట్లు, వర్షాలకు కంకర కొట్టుకుపోవడం, కాంట్రాక్టర్‌కు డబ్బుల చెల్లింపుల జాప్యం తదితర కారణాలతో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. నిత్యం రోడ్డుపై వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో పనులు ఆలస్యం అవడంతో గుంతలు, కంకర తేలిన రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల పలు చోట్ల గుంతల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు మట్టి పోసి పూడ్చినప్పటికీ వాహనాల రాకపోకలు ఎక్కువగా



రహదారిపై ఏర్పడిన గుంత

ఉండటంతో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. అసలే చలికాలం కావడంతో వాహనాల కారణంగా రోడ్డుపై వస్తున్న దుమ్ముతో చర్మం పగలడం ,అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనులను మధ్యలో వదిలేసి..

భిక్కనూరు నుండి రాజంపేట మండలకేంద్రం వరకు నిర్మిస్తున్న ఈ బీటీ రోడ్డుకు ప్రభుత్వం రూ.18కోట్లు మంజూరు చేసింది. దీంతో పాతరోడ్డు తొలగించి అవసరమైన చోట నూతన బ్రిడ్జిలు, అనుకూలంగా ఉన్న చోట బీటీరోడ్డు పనులు పూర్తిచేశారు. 50శాతం పనులు పూర్తవగా చాలాచోట్ల కంకర వేసి వదిలేశారు. కాంట్రాక్టర్‌కు రోడ్డు నిర్మాణానికి సంబంధించి డబ్బుల చెల్లింపులో జాప్యం జరగడంతోనే పనులు ఆగినట్లు సమాచారం.

పనులను త్వరగా పూర్తిచేయాలి

భిక్కనూరులోని పాత జాతీయరహదారి నుంచి రామేశ్వర్‌పల్లి వరకు రోడ్డు నిర్మాణపనులు నిలిచిపోవడంతో రోడ్డు అధ్వానంగా తయారైంది. నిత్యం వాహనాలతో, స్థానికులతో రద్దీగా ఉండే ఈ రోడ్డుపై కంకర తేలి, గుంతలు ఏర్పడి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పూర్తిచేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కావడం లేదని, ఈ రోడ్డు నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామ



కంకర తేలి అధ్వానంగా ఉన్న రహదారి

ని, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని రామేశ్వర్‌పల్లి గ్రామస్థులు వేడుకుంటున్నారు.

త్వరలోనే పనులు ప్రారంభం

రెండు, మూడు రోజుల్లో భిక్కనూరు నుంచి రామేశ్వర్‌పల్లి వరకు పనులు ప్రారంభిస్తాం. ప్రస్తుతం 50 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. వచ్చే మార్చి, ఏప్రిల్ లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

- రవితేజ, ఆర్‌అండ్‌బీ ఏఈ, భిక్కనూరు

రోడ్లు నిర్మించండి

బీర్కూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని వైఎస్‌ఆర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కాలనీవాసులు ఎంపీడీవో శ్రీనిధికి విన్నవించారు. 14 ఏళ్ల క్రితం కాలనీ ఏర్పడిందన్నారు. ఇప్పటి వరకు కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించలేదన్నారు. మురుగు అంతా రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. దీంతో రోడ్లపై తిరగలేకపోతున్నామని తెలిపారు. దోమలు, ఈగలు, విషకీటకాలు వృద్ధి చెందుతున్నాయని, దుర్వాసన వెదజల్లుతుందన్నారు. వెంటనే స్పందించి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని వారు ఎంపీడీవోను కోరారు.

డెస్కు బెంచీలు అందించాలి

నసురుల్లాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెమ్లి ప్రాథమిక పాఠశాలకు డెస్క్ బెంచీలు అందించాలని సోమవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి విద్యార్థిసంఘ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ (ఎస్)- టీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, మావురం శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యాసంవత్సరం ప్రారంభమైన జూన్ నుంచి ఇప్పటివరకు పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాఠశాలలో దాదాపు 90 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. నాయకులు విఘ్నేష్, రాజు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యం

మద్నూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం మద్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఓ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు గుడాల్వర్ సవితను శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు వాస్తవరూపం దాలుస్తున్నాయన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జుక్కల్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు కాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు మన జుక్కల్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణ దశల్లో ఉన్నట్లు



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే

తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణాల్లో కృషిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు సాయిలు, నాయకులు హనుమాండ్లు స్వామి పాల్గొన్నారు.

క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మినీ స్టేడియంలో ఆయన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలన్నారు. బాన్సువాడ నుం చి 14 సార్లు జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనడం ఆనందకరమని, క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.బాన్సువాడలో గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు స్టేడియం నిర్మాణం చేపట్టామన్నారు. స్టేడియంలో కబడ్డీ మ్యాట్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లేశ్‌గౌడ్, ఎంఈవో నాగేశ్వరరావు, మాజీ మునిసిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, ఏజాస్, గోపాల్‌రెడ్డి, నార్ల సురేష్, నార్ల రవీందర్, చిన్నా, ఖాలేక్, నాయకులు, విద్యార్థులు

అందెశ్రీ మృతి పట్ల పోచారం దిగ్భ్రాంతి

ప్రజాకవి అందెశ్రీ మరణవార్త విన్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి మినీ స్టేడియంలో 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. పోచారం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాటల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించిన కవి అని గుర్తుచేశారు. అందెశ్రీ కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

భళా.. పూర్వ విద్యార్థి

59 మంది పరీక్ష ఫీజు చెల్లించిన నారాయణ



చెక్కును అందజేస్తున్న పూర్వవిద్యార్థి

నందిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లోని 59 మంది పదోతరగతి విద్యార్థులకు ఓ పూర్వ విద్యార్థి పరీక్షఫీజు మొత్తాన్ని చెల్లించారు. మండల కేంద్రానికి చెందిన పూర్వవిద్యార్థి బుక నారాయణ 59 మంది విద్యార్థులకు రూ.11వేల పరీక్ష ఫీజును చెల్లించాడు. ఈ మేరకు ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఇప్పటి వరకు పాఠశాలకు చేస్తున్న అభివృద్ధే కాకుండా భవిష్యతులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని నారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

గృహలక్ష్మి పథకం డబ్బులు అందించండి



బీర్కూర్‌లో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బీర్కూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం హయాంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు నిర్మించుకున్నామని, వాటికి సంబంధించిన డబ్బులు ఇప్పించాలని కోరుతూ పలువురు లబ్ధిదారులు ఎంపీడీవో శ్రీనిధికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం వినతిపత్రం అందించారు. గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న వారికి రూ.3లక్షల ఆర్థికసాయం అందజేస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో తామంతా అప్పులు చేసి మరీ ఇళ్లు నిర్మించుకోగా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి నగదు రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సాయాన్ని వెంటనే అందించేలా చూడాలని కోరారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న విండో చైర్మన్ శపథంరెడ్డి

పిట్లం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలు ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం చైర్మన్ శపథంరెడ్డి అన్నారు. సోమవారం ఏఎంసీ కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జుక్కల్ రైతులకు నోటీసులు

జుక్కల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల వ్యాప్తంగా ఉన్న రైతులు రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టవద్దని జుక్కల్ ఎస్సై నవీన్ చంద్ర తెలిపారు. ఈ మేరకు సోమవారం జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామం వద్ద రోడ్డుపై వరి ధాన్యం ఆరబెట్టిన రైతులకు నోటీసులు అందించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. రహదారులపై ధాన్యం ఆరబెట్టడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ప్రమాదాలు నివారించడానికి అన్నదాతలు సహకరించాలని కోరారు. ప్రధానంగా రాత్రివేళల్లో ధాన్యం కనిపించక ఎంతో మంది వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.



రైతులతో మాట్లాడుతున్న ఎస్సై నవీన్

ఎంతటి రైతులైనా రోడ్డుపై వరి ధాన్యం మారబెడితే ప్రభుత్వ నిబంధనల మేరకు కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



శివ పార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భీమ్‌గల్ రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోన్‌గొప్పులలోని శ్రీ హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆలయంలో శివపార్వతులు శ్రీదేవి, భూదేవి విష్ణుమూర్తి ఒకే చోట కొలువై నిత్య పూజలు అందుకుంటున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం సామూహిక హోమం, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి, శివపార్వతులకు అభిషేకం, శివపార్వతుల కళ్యాణం కనులపండువగా నిర్వహించారు. భీమ్‌గల్ సీఐ సత్యనారాయణ, కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి లక్ష్మారెడ్డి, ట్రస్టు సభ్యులు, ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మార్చాలి

బోధన్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మార్చాలని జీవో నంబర్ 34ను అమలుచేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ.. 2022 డిసెంబర్ 2న మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేస్తూ విడుదల చేసిన జీవోనువెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవో ఇచ్చి మూడేళ్లు అవుతున్నా అమలుకావడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం, నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్‌ను జిల్లాస్థాయిలో తిరిగి నియమించాలని కోరారు. గతంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేయగా, తాజాగా వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని విడుదల చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జిల్లాస్థాయిలో వికలాంగులకు సమర్థవంతమైన సేవలు అందించడానికి ఈ విభజన జరగాలని కోరారు. జీవో అమలుకాకపోవడం వల్ల వికలాంగుల సంక్షేమానికి చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. నాయకులు గంగాధర్, షేక్ నసీర్, రామ్ పటేల్, జనార్ధన్, గంగాధర్, ఎల్లయ్య, నాగనాథ్ పటేల్, లక్ష్మణ్, రాజు, జగదీష్, పాల్గొన్నారు.

హాస్టళ్లలో గజగజ


ఎల్లారెడ్డిలోని బీసీ హాస్టల్‌లో ఇదీ పరిస్థితి


జుక్కల్ మండలకేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో దుప్పట్లు లేకుండా..


ఎల్లారెడ్డిలోని బాయ్స్ హాస్టల్‌లో దుప్పట్లు లేక ఇలా..

ఆంధ్రజ్యోతి విజిట్

బయటకు రావడానికి సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో హాస్టల్‌లో ఉండే విద్యార్థులు పరిస్థితి దయనీయంగా మారింది. వసతి గృహంలో నివసించే విద్యార్థులకు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలిని తట్టుకునే దుప్పట్లు లేక, స్వెటర్లు పంపిణీ చేయక రాత్రి కంటి మీద కునుకు ఉండడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శీతకాలం మొదలైన కొన్ని హాస్టల్‌ల లోని విద్యార్థులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేయలేదు. దీంతో చలికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి పట్టణ ఎస్టీ వసతి గృహంలో దాదాపు 200మంది విద్యార్థులు ఉండగా ఈ ఏడాది స్వెటర్లు ఇంకా రాకపోవడంతో ఇంటి నుంచి తెచ్చుకున్న స్వెటర్లను వాడుతుండగా కొందరు గత సంవత్సరం ఇచ్చిన స్వెటర్లను వినియోగిస్తున్నా రు. అదేవిధం గా ఉలెన్ దుప్పట్లు రాకపోవడంతో ప్రస్తుతంఉన్న దుప్పట్లనే వాడుతున్నప్పటికి చలికి విద్యార్థులు తట్టుకోలేకపోతున్నారు.పెద్దకొడప్‌గల్, సదాశివనగర్ హాస్టల్‌లోని మంచాలు లేక కటిక చల్లని నేలపైనే పడుకుంటూ చదువును కొనసాగిస్తున్నారు.నాగిరెడ్డిపేట,భిక్కనూరు,తాడ్వాయి,సదాశివనగర్, పిట్లం తదితర మండలాల్లోని హాస్టల్‌ల లోని విద్యార్థులకు ఇప్పటికి దుప్పట్లు అందలేదు. ఒక్కో దుప్పటిని ఇద్దరుసర్దుబాటు చేసుకుంటున్నారు. కొన్ని హాస్టల్‌లకు మంచాలు లేకపో వడంతో నేలపై పడుకుంటున్నారు.

పగిలిన అద్దాలు..

పలు వసతి గృహాలు పాతభవనాల లోనే కొనసాగుతున్నాయి. పెచ్చులు ఊడి పో యిన గదులు ఉన్నాయి. గదులకు కిటికి అద్దాలు పగిలిపోవడం తలుపులు విరిగిపోవడంతో చల్లటిగాలులు, దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. దోమల భారిన పడి విద్యార్థులకు జ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రధానంగా చలికాలం ఉండడంతో చల్లటి గాలులకు విద్యార్థులు తట్టుకోలేకపోతున్నారు. గాం . ధారిలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో కిటికిలు విరిగిపోవడంతో చల్లటి గాలులనుంచి రక్షణ పొందేందుకు బట్టలను, అట్టముక్కలను అడ్డుగా పెట్టారు.


ఎల్లారెడ్డిలోని ఎస్సీ హాస్టల్‌లో దుప్పట్లు లేక చలిలోనే చదువుతున్న విద్యార్థులు


నాగిరెడ్డిపేట ఎస్సీ హాస్టల్‌లో స్టడీఅవర్స్‌లో దుప్పట్లు కప్పుకొని చదువుతున్న విద్యార్థులు


గాంధారిలోని ఎస్సీ హాస్టల్‌లో పగిలిన కిటికీ తలుపులు

సిద్ధరామేశ్వర ఆలయంలో 'కార్తీక' పూజలు


సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

భిక్కనూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలో దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు స్వామిని తీరొక్క పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే జిల్లా నలుమూలల నుంచే కాకుండా మెదక్, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాల నుంచి భక్తులు పెద్దఎత్తున ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండపంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, కార్తీక దీపాలు వెలిగించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ లింబాద్రి, ఛైర్మన్ శ్రీధర్, వైస్ ఛైర్మన్ దయాకర్‌రెడ్డి, సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.

సోలార్ ఏర్పాటుకు స్థల పరిశీలన


సోలార్ ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్న అధికారులు

భిక్కనూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రం మోడల్ సోలార్ గ్రామంగా ఎంపికైంది. ఈ మేరకు టీఎస్ రెడ్‌కో సంస్థ ప్రతినిధులు సోమవారం మండలకేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఏర్పాటుకు స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఈవో మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. భిక్కనూరులోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

లింగంపేట వైద్యురాలికి అదనపు బాధ్యతలు

లింగంపేట, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి): లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందును ఎల్లారెడ్డి డివిజన్ ఉప వైద్యాధికారిగా నియమిస్తూ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు సోమవారం జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హిమబిందు మాట్లాడుతూ.. డివిజన్‌లో ఆరోగ్యసేవలు అందరికీ అందేలా కృషిచేస్తానని తెలిపారు. అనంతరం ఆమెను లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రమేష్, పర్యవేక్షకురాలు ఫరీద, చంద్రకళ, యాదగిరి, ఫార్మసిస్ట్ ప్రదీప్, సుభాష్, రాజమణి, రాజేశ్వరి, రాధిక, నౌషీన్, పాలవ్వ, కవిత, సరస్వతి, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రం అందుకుంటున్న హిమబిందు

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

తాడ్వాయి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు వచ్చినట్లు ఇంచార్జి గ్రంథ పాలకులు రాజలింగం తెలిపారు. వారం క్రితం కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని పోటీ పరీక్షలకు సంబంధించిన నూతన పుస్తకాలు అవసరమని నిరుద్యోగ విద్యార్థులు కోరారు. ఈ మేరకు సోమవారం పోటీ పరీక్షలకు సంబంధించిన గ్రూప్-1, గ్రూప్-2 తెలంగాణ జాగ్రఫీ, పీఈటీ వ్యాయామ విద్య, భారతదేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర ఉద్యమం వంటి పుస్తకాలు అందించారని తెలిపారు.

నేడు రైతునేస్తం కార్యక్రమం

కామారెడ్డి రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలోని రైతువేదికలో కోత అనంతరం పంట అవశేషాల వినియోగంపై వీడియోకాన్ఫరెన్సు ద్వారా మంగళవారం అవగాహన కల్పించడం జరుగుతుందని ఏఈవో దేవేంద్ర తెలిపారు. రైతువేదికలో నిర్వహించే ఈ రైతునేస్తం అవగాహన కార్యక్రమంలో రైతులంతా పాల్గొని వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందాలని సూచించారు.

టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు


టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

కామారెడ్డిటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టరేట్‌లోని ఖజాన శాఖ, ఉద్యాన శాఖ ఫోరంలో టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సభ్యత్వాన్ని తీసుకున్నారు. 80 సంవత్సరాల చరిత్ర కలిగి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న టీఎన్‌జీవోఎస్‌లో సభ్యత్వం తీసుకోవడం అనేది తమ అదృష్టంగా భావిస్తున్నామని ఉద్యోగులు తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలపై పోరాడి పరిష్కారానికి కృషి చేయాలని సంఘం ప్రతినిధులను ఉద్యోగులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు నారాల వెంకటరెడ్డి, కార్యదర్శి ముల్క నాగరాజు, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు రాజేశ్వర్, రాజలక్ష్మీ, రాజ్‌కుమార్, స్వప్న, అనుదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భయం లేకుండా సన్నద్ధమవ్వాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న నోడల్ అధికారి

భిక్కనూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్ధరామేశ్వర నగర్ శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం నోడల్ అధికారి షేక్ సలాం సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలంటే భయపడకుండా, పద్ధతి ప్రకారం ప్రిపేర్ కావాలని, నీట్, జేఈఈ మెయిన్స్‌కు ప్రిపేర్ కావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కిషన్, పీడీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

17న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లీగ్

కామారెడ్డిటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బాలికల కోసం ప్రత్యేకంగా అస్మిత కేల్ ఇండియా అథ్లెటిక్స్ లీక్స్‌ను ఈ నెల 17న ఇందిరా గాంధీ స్టేడియంలో ప్రారంభించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. బాలికలను క్రీడారంగంలో ప్రోత్సహించాలని, వారిని వచ్చే ఒలంపిక్స్ కోసం సన్నద్ధం చేయాలని కేంద్ర క్రీడా యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా భారత్ అథ్లెటిక్స్ సమాఖ్య, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా 26 రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం చేపడుతున్నారన్నారు. అండర్-14, 16 విభాగాల్లో లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కాస్, జావెలిన్‌త్రో విభాగాల్లో 20, 2వ తేదీల్లో క్రీడాకారులకు పోటీలు ఉంటాయన్నారు.

బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలో చేర్చాలి

» కలెక్టరేట్ ఎదుట బీఎల్పీ ఆధ్వర్యంలో ధర్నా

కామారెడ్డిటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలో చేర్చాలని బహుజన లెఫ్ట్ పార్టీ డిమాండ్ చేసింది. బీసీలకు 42శాతం, విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమ లు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం బీ ఎల్పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ విక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయ కులు సిద్దిరాములు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బీసీ కులాల ప్రజ లకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లును అమోదించిందని, ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్‌కు పంపి 7నెలలు అవుతున్నా పెండింగ్ లో పెట్టిందని అన్నారు. రాబోయే సీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు ను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లయ్య, సాయికృష్ణ, స్వామి, గంగాధర్, గంగమణి, స్వప్న, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఎల్పీ నాయకులు

జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూ సేకరణ పూర్తి చేయాలి

» కలెక్టర్ అశీష్‌సాంగ్వాన్

కామారెడ్డి రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూ సేకరణ త్వరతగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశపు హాల్‌లో జాతీయ రహదారుల నిర్మాణం పనులపై సంబంధిత శాఖ అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నుంచి ఎల్లారెడ్డి పరిధిలో జరుగుతున్న ఎన్‌హెచ్-765డీ ప్రాజెక్టు కింద మెదక్ నుంచి ఎల్లారెడ్డి వరకు ప్యాకేజీ-1 పూర్తి అయిందని, సంబంధిత రైతులకు నష్టపరిహారం త్వరగా చెల్లించాలని తెలిపారు. అలాగే ఎల్లారెడ్డి నుంచి రుద్రూర్ వరకు ప్యాకేజీ-2కి సంబంధించి భూసేకరణ త్వరగా పూర్తి చేసి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, సబ్‌కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో పార్థ సింహారెడ్డి, డీఈ ప్రవీణ్ కుమార్, ఏఈ వినోద్, మనోహర్ ఉన్నారు.

ప్రజావాణిలో 80 దరఖాస్తులు

కామారెడ్డిరూరల్: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి 80 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ అశీష్‌సాంగ్వాన్ తెలిపారు. ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి ఆయా పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని క్లీయర్ చేయాలని, పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తులకు సరైన సూచనలు అందించాలన్నారు. అలాగే ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆయా జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధన్‌మోహన్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కామారెడ్డి ఆర్డీవో వీణ, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసారధిరెడ్డి పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం తనిఖీ

కామారెడ్డిటౌన్: జిల్లా కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదామును కలెక్టర్ అశీష్‌సాంగ్వాన్ సంబంధిత అధికారులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ప్రతీనెల తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను పరిశీలించి సీసీ కెమెరాలను పని తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ పాల్గొన్నారు.


ఈవీఎం గోదాం తనిఖీ చేస్తున్న కలెక్టర్

రాష్ట్రస్థాయి పోటీలకు రామారెడ్డి విద్యార్థులు

రామారెడ్డి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదిమంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, పీడీ లింగం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడారు. ఇటీవల ఉమ్మడి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా అండర్- 17 బాల, బాలికల ఫుట్‌బాల్ సెలక్షన్లలో రామారెడ్డి ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు బాలికలు, ముగ్గురు బాలురు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చారని తెలిపారు. ఈ మేరకు వారు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. ఎంపికైన తేజశ్రీ, వైష్ణవి, రుచిక, లతిక, సింధూజ, సంజన, దీక్ష, భార్గవ్, రాంగౌడ్, అరుణ్, తేజేశ్వర్‌లను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సురేష్, బాల్‌రాజ్, దేవి ప్రసాద్, సాయికుమార్, రాజకుమార్, లక్ష్మణ్, బషీర్ స్వామి, స్వప్న, పద్మావతి, మంజుల, రజిత, రాణి, భూలక్ష్మి, ప్రేమలత, వ్యాయామ ఉపాధ్యాయులు లింగం తదితరులు పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సుభాష్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స పొందిన బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త చెక్కులను అందజేశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో 100 మంది లబ్ధిదారులకు 26లక్షల 49వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితుల్లో ఉంటే ఈ పథకం ద్వారా ఆదుకోవడం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు న్యాలంరాజు, శ్రీధర్, శంకర్, కృష్ణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.


చెక్కుల పంపిణీ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

జర దేఖో


రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న బావి

నోరుతెరిచిన ప్రమాదం

తాడ్వాయి మండలంలోని కన్కల్- కరడ్‌పల్లి గ్రామాల మధ్యలో రహదారి పక్కనే ఉన్న కన్కల్ గ్రామ పరిధిలో ఓ బావి ప్రమాదక రంగా ఉంది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాస్త ఆదమరిస్తే అధోగతేనని భయపడుతున్నారు. కనీసం ప్రమాద గుర్తులు, హెచ్చరిక బోర్డులు కూడా లేవని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

- తాడ్వాయి, ఆంధ్రజ్యోతి

ఇందిరమ్మ ఇంటికి.. ఉపాధి జత

» జాబ్ కార్డు ఉన్న లబ్ధిదారుల ఎంపిక » మద్నూర్‌లో 33 మంది గుర్తింపు

మద్నూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రణా ళికను సిద్ధం చేసింది. ఇందుకోసం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో లబ్ధిదారు ని కుటుంబాన్ని భాగస్వాములుగా చేసేందుకు ఇళ్ల నిర్మాణానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధా నం చేసింది. ఇల్లు నిర్మించుకునే కుటుంబానికి జాబుకార్డు కలిగి ఉంటే 90 రోజుల పనిదినాలు కల్పించేలా చర్యలు చేపడుతుంది.

కూలీల కొరత లేకుండా..

గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు కూలీల కొరత లేకుండా లబ్ధిదారుని కుటుంబం పనిచేసుకొని కూలీ పొందటంతో పాటు నిర్మాణాలు వేగవంతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇళ్ల నిర్మాణం మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా మొదట ఎంపిక చేసిన గ్రామాలలో చేపట్టగా అదే గ్రామాలలో ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేస్తున్నారు. ఇప్పటి వరకు మద్నూర్ మండలంలో 27, డోంగ్లి మండలంలో ఆరు, లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ప్రభుత్వం నుంచి జాబితా వచ్చినట్లు ఏపీవో పద్మ తెలిపారు. ఇంటి నిర్మాణం చేపట్టి జాబు కార్డు ఉన్న లబ్ధిదారుడు బేసిమెంట్ స్థాయి వరకు 40 రోజుల పని దినాలు స్లాబ్ వరకు 50 రోజుల పని దినాలు కల్పించనున్నారు. ఒకవేళ 90 రోజుల పని దినాలు చేసిన లబ్ధిదారునికి రూ.60 వేల వరకు కూలీ చెల్లించే అవకాశం ఉందని తెలిపారు.


నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు

జాబితా ప్రకారం సర్వే చేస్తాం

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకుఉమ్మడి మండలంలో 33 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ప్రభుత్వం జాబితా పంపింది. ఈ మేరకు లబ్ధిదారుల వద్దకు వెళ్లి విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం.

- ఏపీవో పద్మ, మద్నూరు

పాఠశాలలో ఎన్నికల నిర్వహణ

సదాశివనగర్, నవంబరు 10 (ఆంధ్ర జ్యోతి): మండలకేంద్రంలోని శ్రీ సాయివిజ్ఞాన్ హైస్కూల్‌లో నమూనా ఎన్నికలు నిర్వహించి విద్యార్థులకు సోమవారం ఎన్నికలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ మేరకు కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డికి ఉపాధ్యాయ బృందానికి మండ ల విద్యాశాఖ అధికారి యోసఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక లపై అవగాహన కల్పించేలా నమూనా ఎన్ని కలు నిర్వహించి ఫలితాలను ప్రకటించామని చెప్పారు. 9 తరగతులను నియోజకవర్గాలుగా విభజించి వారికి పార్టీ గుర్తు కేటాయించడం జరిగిందన్నారు. అందు లో ఆరు తరగతుల్లో ఆపిల్ పార్టీ విజయం సాధించగా, రెండు తరగతుల లో బనానా పార్టీ విజయం సాధించిందని, ఒక తరగతిలో మా త్రం ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారన్నారు. అత్యధిక తరగతుల్లో విజయం సాధించిన ఆపిల్ పార్టీ లీడర్ పదవతరగతికి చెందిన విజయ్‌ని స్కూల్ లీడర్‌గా ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కె- ర్యాంప్
ప్రియ 35- బాహుబలి (ది ఎపిక్)
దర్శన్- జటాధర

బాన్సువాడ

మహేశ్వరి మాస్ జాతర
వెంకటేశ్వర జటాధర

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230